క్లుప్తంగా

శ్రద్ధగా చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి



కోస్గి రూరల్: విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ పార్టీ చేపట్టారు. ఈ మేరకు.. వారు మాట్లాడారు.. మంచిగా చదివి కళాశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, మున్సిపాలిటీ అధ్యక్షుడు జెజ్జురాములు, తడుం శ్రీనివాసులు, బాలేష్, మాస్టర్ శ్రీనివాస్, ఇద్రిస్, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరం విజయవంతం



దామరగిద్ద: మండలంలోని సంజీవరాయ ఆలయ ఆవరణలో లయన్స్ క్లబ్ పతాంజలి యోగ సమితి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వైద్యశిబిరం విజయవంతమైంది. ఈ మేరకు.. పతాంజలి యోగా సమితి జిల్లా అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యనియమాలను పాటిస్తు, యోగా వ్యాయమం వంటి ఆరోగ్య చిట్కాలను పాటించాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు ఆర్ఎంపీ వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ



కోస్గి రూరల్: పట్టణంలోని మున్సిపాలిటీలో మూడో వార్డుకు చెందిన చెన్నారం మల్లేష్ కుటుంబసభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.92500ల చెక్కును మున్సిపాలిటీ అధ్యక్షుడు బెజ్జురాములు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఆర్థిక బరోసా కల్పించి అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో మల్‌రెడ్డిపల్లి, రాములు, మొగులప్ప, అంజి తదితరులు ఉన్నారు.

హామీలు నెరవేర్చాలి

నారాయణపేట: హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏమి ఉద్ధరించారని రైతు పండుగ జరుపుకుంటున్నారని బీజేపీ నాయకులు నందు నామాజీ శనివారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరమైన రైతు సంబరాలు అనిహడావిడి చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. రైతులకు మాఫీ చేస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా 50శాతం అప్పులు మాఫీ చేయలేదన్నారు. ప్రభుత్వ వైఖరిని ప్రజల్లో ఎండగడతామని డిమాండ్ చేశారు.

జిల్లా గోసంరక్షక్ ప్రముఖ్‌గా రాజు

మరికల్: పాలమూరు జిల్లా గో సంరక్షక్ సహ ప్రముఖ్‌గా మండలానికి చెందిన కుమ్మరి రాజును శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో మండల బజరంగ్ దళ్ నాయకులు రాజును గో సంరక్షక్ సహ ప్రముఖ్‌గా ఎంపిక చేసినట్లు వీహెచ్‌పీ కార్యదర్శి సత్యంజీ తెలిపారు. గోవులను రక్షించడమే మన బాధ్యతని ఇందుకోసం తనవంతు కృషి చేస్తాన్నాని తెలిపారు. రాజు ఎన్నికపై మండల విశ్వహిందు పరిషత్ అధ్యక్షుడు రాంప్రకాష్‌గుప్తా హర్షం వ్యక్తం చేశారు.

చదువుకుంటేనే భవిష్యత్



అమరచింత: బడిఈడు పిల్లలు బడిలో ఉంటూ చదువుకోవాలని సీఆర్పీ స్వామి అన్నారు. బడి మానిన విద్యార్థులను గుర్తిస్తూ వారిని బడిలో చేర్పించేందుకు శనివారం మండలంలోని కొంకన్‌వానిపల్లిలో ఇంటింటి సర్వే నిర్వహించినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన రంజిత్ కుమార్ అనే విద్యార్థి కొన్ని నెలలుగా బడిమాని వ్యవసాయ కూలీ పనులకు వెళ్తున్నాడన్న సమాచారంతో తల్లిదండ్రులను కలిసి రంజిత్‌ను బడికి పంపాలని కోరారు. చదువుకుంటేనే భవిష్యత్తు ఉందన్న విషయాన్ని విద్యార్థి కుటుంబ సభ్యులకు వివరించినట్లు సీఆర్పీ తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి



కోస్గిలో వంట సిబ్బందికి వివరిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు



కృష్ణాలో భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ జానయ్య

కోస్గి రూరల్: విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని మండల తహసీల్దార్ బక్క శ్రీనివాసులు అన్నారు. శనివారం పట్టణంలోని బాలుర సంక్షేమ వసతి గృహం, ముశ్రీఫాలోని ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. సరుకులు, ఆహారాన్ని పరిశీలించారు. ఆకుకూరలతో పౌష్టికాహార భోజనం అందించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. హాస్టల్ వార్డెన్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

మరికల్: మండలంలోని ఎక్లాస్‌పూర్ ప్రాథమిక పాఠశాలల్లో శనివారం ఎంపీడీఓ కొండన్న విద్యార్థులకు సంబంధించిన మధ్యాహ్నభోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు.. వంటగదితో పాటు సరుకుల నిల్వచేసిన గదిని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని నిర్వాహకులకు సూచించారు. ఎలాంటి సమస్య రాకుండా మంచి భోజనం అందించే బాధ్యత నిర్వాహకులపై ఉందన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

కృష్ణా: మండలంలోని కస్తూర్బా పాఠశాలను శనివారం ఎంపీడీఓ జానయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. పరిసరాలు, కూరగాయాలు, నాణ్యమైన బియ్యం, అల్పాహారం తదితర అంశాలపై ఆయన పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తుండడం అభినందనీయమన్నారు. ఎస్ఓ షాలిని, ఉపాధ్యాయులు పద్మమ్మ తదితరులు ఉన్నారు.

పెండింగ్ డబ్బులు విడుదల చేయాలి



సిబ్బందికి విన్నవిస్తున్న ఆశావర్కర్లు

నారాయణపేట టౌన్: గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న లెప్రసీ సర్వే డబ్బులు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి. వెంకట్రామిరెడ్డి, బాల్‌రాం డిమాండ్ చేశారు. శనివారం డీఎంహెచ్ఓ కార్యాలయంలో అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. గత సర్వేల డబ్బులు చెల్లించిన తర్వాతనే డిసెంబర్ 2నుంచి చేపట్టే లెప్రసీ సర్వేను ప్రారంభించాలని కోరారు. యూనియన్ నాయకులు రాధిక, సవేరా బేగం, సంగీత, రాణి, రాధిక, అనురాధ, శాంతి, నిర్మల, జయమ్మ, సుజాత ఉన్నారు

సంక్షేమ పథకాలపై కళాప్రదర్శన



ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న కళాకారులు

కోస్గి రూరల్: తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు కళాప్రదర్శన ద్వారా అవగాహన కల్పిస్తున్నామని సాంస్కృతిక సారది కళాకారులు రవిశంకర్, కిరణ్ అన్నారు. శనివారం గుండుమాల్ మండల పరిధి లోని అమీన్‌కుంట్ల, ముదిరెడ్డిపల్లి గ్రామాల్లో కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో కళాప్రదర్శన నిర్వహించారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ.. పల్లె జానపదాల ద్వారా ప్రభుత్వ పథకాలను వివరించామన్నారు. మహాలక్ష్మి, ఉచితబస్సు, రూ.2లక్షల రుణమాఫీ తదితర పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాలయ్య, నర్సింహ, లక్ష్మి, అరుణ, సుగుణ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పడిపూజ



అయ్యప్పకు అభిషేకం నిర్వహిస్తున్న స్వాములు

మద్దూరు: మండలంలోని నిడ్జింతలో లక్ష్మినారాయణరెడ్డి ఇంట్లో అయ్యప్ప పడిపూజ శనివారం ఘనంగా కొనసాగింది. భక్తులు ముందుగా గణపతి, సుబ్రమణ్యస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పకు పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించారు. పడిపూజకు మద్దూరు, కోస్గి, గోకుల్‌నగర్, దామరగిద్ద, దౌల్తాబాద్, చింతల్‌దిన్నే, తదితర గ్రామాల నుంచి అయ్యప్ప మాలదారులు హాజరయ్యారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



జక్లేర్‌లో పూజలు చేస్తున్న భక్తులు

మరికల్: కార్తికమాసం చివరి శనివారం సందర్భంగా మండలంలోని మాత మాణికేశ్వరీ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు.. అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేక వస్త్రాలతో అలంకరించి పూజలు చేసి భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మక్తల్: కార్తికమాసం చివరి శనివారం సందర్భంగా మండలంలోని జక్లేర్‌లో ఉసిరి చెట్టుకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అరుణ, రాధిక, ప్రభావతి, విజయ, నిర్మల, అనిత, మహేష్‌గౌడ్, భీంరెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ



డైరెక్టర్ బి. శైలజ చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న క్రీడాకారులు

నారాయణపేట: అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఈ నెల 27, 28 తేదీలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వికలాంగుల క్రీడా పోటీలలో జిల్లా దివ్యాంగ క్రీడాకారులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో జిల్లా నుంచి జోసెఫ్, మౌనిక, ఆశమ్మ, జ్యోతి, నాగమ్మ, ఆంజనేయులు పాల్గొనగా జోసెఫ్ షాట్‌పుట్ బాలుర ఆర్థోపెడిక్ జూనియర్ విభాగంలో రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి సాధించగా, సీనియర్ అంధుల రన్నింగ్, షాట్‌పుట్‌లో రెండో బహుమతులను నాగమ్మ గెలుచుకుంది. అలాగే ఆర్థోపెడిక్ జూనియర్ విభాగం క్యారంలో శిరిషా రెండో బహుమతి సాధించింది. శనివారం సంక్షేమ శాఖ డైరెక్టర్ బి. శైలజ చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సంక్షేమ అధికారి జయ, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



అవగాహన చేస్తున్న ఏఎస్ఐ ప్రవీణ్‌కుమార్

కోస్గి రూరల్: ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణాలను కాపాడుకోవాలని ఏఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు ట్రాఫిక్ సిగ్నల్స్ విస్మరించవద్దన్నారు. మైనర్‌లు వాహనాలు నడపొద్దని, లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. హెల్మెట్ తప్పక వాడాలని కోరారు. వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, కారులో ప్రయాణించేటప్పుడు సీటుబెల్టు పెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ బాలయ్య, వార్డెన్ మక్సూద్ ఉన్నారు.

నేడు ముక్కంటికి దీపార్చన



మక్తల్: కార్తీకమాసం సందర్భంగా పట్టణంలో ఉమమహేశ్వర ఆలయంలో ఆదివారం సాయంత్రం ముక్కంటికి దీపోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి సిద్ధరామయ్య తెలిపారు. పరమశివుడి దీపార్చన కార్యక్రమం ఉంటుందని భక్తులందరు పాల్గొని శివుడికి ప్రత్యేక పూజలుచేసి మొక్కులు చెల్లించుకోవాలని కోరారు.

ఫారూఖీ ధార్మిక సేవలు మరువలేం

స్టేషన్ మహబూబ్‌నగర్: హైదరాబాద్‌లోని ప్రసిద్ధ యూనివర్సిటీ జామీయ నిజామియా ఫౌండర్ హజ్రత్ మహ్మద్ అన్వారుల్లా ఫారూఖీ అందించిన ధార్మిక సేవలను మరువలేమని ప్రముఖ ధార్మికవేత్తలు మౌలానా సయ్యద్ సఫీర్ అహ్మద్, మౌలానా డాక్టర్ ముఫ్తి జియావుద్దీన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జామీయ మజీద్‌లో అన్వారుల్లా ఫారూఖీ రహెమతుల్లా అలై 110వ ఉర్సు వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జామీయ మజీద్‌లో శుక్రవారం రాత్రి ధార్మిక సభ నిర్వహించారు. ముందుగా హైదరాబాద్‌లోని మక్కా మజీద్ ఇమామ్ మౌలానా హాఫిజ్ మహ్మద్ రిజ్వాన్ పాల్గొని పవిత్ర ఖురాన్‌ను పఠిస్తారని ముఖ్యవక్తలుగా మతపెద్దలు పాల్గొని ప్రసంగించారు.

సీఎం సభకు తరలిన నేతలు



నారాయణపేటనుంచి రైతు పండుగ సభకు తరలివెళ్తున్న నాయకులు



మరికల్ నుంచి రైతు పండగ సభకు తరలివెళ్తున్న నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: పేట నియోజకవర్గం నుంచి సీఎం సభకు రైతులు భారీగా తరలివెళ్లారు. స్థానిక సీవీ ఆర్ భవన్ నుంచి ప్రత్యేక వాహనాల్లో వెళ్తున్న రైతులకు మార్కెట్ చైర్మన్ శివారెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండా ఊపి భారీ వాహన ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు సలీం, రాజిరెడ్డి, గందె చంద్రకాంత్, కోట్ల రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు

■ మరికల్ మండలం నుంచి శనివారం కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక బస్సుల్లో తరలివెళ్లారు. ఈ మేరకు.. పార్టీ నాయకులు సూర్యమోహన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే వివిధ ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసిన చరిత్ర తమ పార్టీకే దక్కిందన్నారు. సూర్యమోహన్, వీరన్న, హరీష్, గోవర్ధన్, రామకృష్ణ, రఘు, రామకృష్ణారెడ్డి, సత్యన్న, గోపాల్, ఆంజనేయులు పాల్గొన్నారు.

■ **కృష్ణా:** మండలం బహిరంగ సభకు వివిధ గ్రామాల నుంచి రైతులు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. నాయకులు శంకర్‌రెడ్డి, సద్దాంహుసేన్, లక్ష్మినారాయణ, ఆంజనేయులు దయాకర్‌రెడ్డి ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం



మాగనూర్‌లో బంద్ చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నారాయణపేట ఎడ్యుకేషన్: వామపక్షాల విద్యార్థి సంఘాల నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా శనివారం ప్రకటించిన ప్రభుత్వ పాఠశాల బంద్ విజయవంతమైంది. స్థానిక గ్రౌండ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తరగతులు బహిష్కరించారు. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు సాయికుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం మేలుకొని ఆహారనాణ్యతలో లోపాలు జరగకుండా పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సలీం, రాజు, సురేష్, అంజి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మక్తల్: పట్టణంలోని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శనివారం అంబేడ్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేశారు. పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ..వారు మాగనూర్‌లో వరసగా ఆహారం కలిషితమైన సంఘటనలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు నయ్యూం, పృథ్వీరాజ్, సంధ్య, వెంకటేష్, రమేష్, భానుచందర్, అఖిల తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్‌పాయిజన్ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చిన్న నర్సింహులు తెలిపారు. కార్యక్రమంలో సూర్యప్రకాష్, నాయుడు, మహేష్, రమేష్ పాల్గొన్నారు.

కృష్ణా: మండల కేంద్రంలోని ఉన్నతపాఠశాలతో పాటూ గుడెబల్లూర్ ఉన్నత పాఠశాలలను తరగతులను బహిష్కరించి నిరసన తెలియజేశారు. నాయకులు ఎస్ఎఫ్ఐ నాయకుడు నర్సింహ మాట్లాడుతూ.. విద్యార్థులకు అందిస్తున్న ఆహార విషయంలో ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

భోజన విషయంలో నిర్లక్ష్యం తగదు

దామరగిద్ద: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం విషయంలో నిర్లక్ష్యం తగదని పీడీఎస్‌యూ నాయకులు పెద్దింటి రామకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో తరగతులు బహిష్కరించారు.



దామరగిద్దలో రాస్తారోకో చేస్తున్న నాయకులు

రూ. 12వేల జీవన భృతిని అమలు చేయాలి



మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

నారాయణపేట: వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు జీవన భృతిని ఇవ్వాలని డిమాండ్ చేసూ శనివారం జిల్లా కేంద్రంలో ఏఐపీకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో కార్మిక సంఘాల నాయకులు సలీం, ప్రశాంత్ మాట్లాడుతూ.. వ్యవసాయ పనుల్లో వ్యవసాయ కూలీలు 50శాతం పైగా కూలీలు ఉన్నారని, వీరు కేవలం కూలి మీదనే ఆధారపడి బతుకుతున్నారన్నారు. ఏడాది పొడవునా వ్యవసాయంలో పనిదొరకడం కష్టమైన తరుణమన్నారు. వీరికి విద్య, వైద్యం ఇతర కనీస సౌకర్యాలు కూడా లభించడం లేదన్నారు. పనులు లేక వలస పోతూనే ఉన్నారన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏఓకు వినతిపత్రాన్ని అందజేశారు.నాయకులు హాజీ మలంగ్, చెన్నారెడ్డి, కృష్ణయ్య, రాము, వెంకట్‌రాములు పాల్గొన్నారు.

రైతుల పక్షాన పోరాటం

కోస్గి రూరల్: దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల రైతుల నుంచి భూములు లాక్కోని ఫార్మా కంపెనీలకు అప్పజెప్పడాన్ని బీజేపీ చేస్తున్న ఫలితంగానే లగచర్ల ఫార్మ రద్దు అయిందని నాయకులు నాగులపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.. పాలమూరు ఎంపీ డీకే అరుణ నాయకత్వంలో ఉద్యమాలు చేసి రైతుల పక్షాన పోరాటం చేసిన ఫలితంగానే ఫార్మాకంపెనీ రద్దు కావడం రైతుల విజయం అన్నారు. నాయకులు రాము, శ్రీకాంత్, శ్రీనివాన్, దేవప్ప, దామోదర్‌రెడ్డి ఉన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో సమస్యలు పరిష్కరించాలి



వైద్యాధికారికి వినతిపత్రం ఇస్తున్న పీవైఎల్, పీడీఎస్‌యూ నాయకులు

ఆత్మకూర్: ప్రభుత్వాస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు వైద్యులు, సిబ్బందిని నియమించి సమస్యలన్నింటినీ పరిష్కరించాలని పీవైఎల్, టీయూసీఐ, పీడీఎస్‌యూ నాయకులు అన్నారు. శనివారం స్థానిక కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌ను నాయకులు సందర్శించి రోగులకు అందుతున్న వైద్యసేవల గురించి ఆరాతీశారు. అవసరమైన వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో రోగులకు అరకొర వైద్యం అందుతుందని, వైద్య పరికరాలు, బెడ్లు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్పత్రి భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందన్నారు. ఇక్కడ 100 పడకల ఆస్పత్రి భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. సాధారణ, సిజేరియన్ ప్రసవాలను గైనకాలజిస్టు నేతృత్వంలో ఇక్కడే నిర్వహించాలని, స్త్రీవ్యాధి నిపుణులను, చిన్నపిల్లల డాక్టర్‌ను నియమించాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని వైద్యాధికారి డాక్టర్ ప్రసన్నకుమారికి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రాజు, ఆంజనేయులు, రమేష్, మురళి, ఖాజన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

డీహెచ్‌పీఎస్ సభల వాల్‌పోస్టర్ విడుదల



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

అమరచింత: హైదరాబాద్‌లో జనవరి 5, 6, 7 తేదీల్లో నిర్వహించే డీహెచ్‌పీఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాసప్ప, రవీందర్ కోరారు. డీహెచ్‌పీఎస్ రెండో జాతీయ మహాసభలకు సంబంధించిన కరపత్రాలను శనివారం సీపీఐ జెండా కట్ట వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ ఉత్పత్తులు ఎక్కువగా గ్రామీణ వ్యవసాయ కూలీలుగా పని చేసే దళితులపైనే ఆధారపడి ఉంటుందని, అలాంటి దళితుల కోసం ప్రభుత్వాలు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయట్లేదన్నారు. దళితులకు సామాజిక న్యాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో శ్యాంసుందర్, భాస్కర్, రాజేష్, రాంచెంద్రి, వినోద్, సామేల్ పాల్గొన్నారు.

విద్యార్థులు దేశం గర్వించే స్థాయికి ఎదగాలి



విద్యార్థులకు షూ పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ నిర్వాహకులు

ఆత్మకూర్: ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులు వసతులు సద్వినియోగం చేసుకొని దేశం గర్వించే స్థాయికి ఎదగాలని ఎంఈఓ బాలరాజు, హెచ్ఎం వీరన్న సూచించారు. హైదరాబాద్ ఉప్పల్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని మోట్లంపల్లిలో 117 మంది విద్యార్థులకు షూ, సాక్స్, ఇతర సామగ్రిని అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు ప్రైవేట్‌కు దీటుగా రాణించే విధంగా ప్రోత్సహించేందుకు తమ సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని సంస్థ అధ్యక్షుడు రాజేష్ అన్నారు. ఇక్కడి విద్యార్థులందరూ ఉన్నత విద్యను అభ్యసించేందుకు తోడ్పాటుగా నిలుస్తామని, బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ నిర్వాహకులను మోట్లంపల్లి గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో రాము, మహేష్ జీ, ఉపాధ్యాయులు విజయ్, శాంతన్న, రాఘవేందర్, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.